లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్, కల్హేర్

నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 122 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారా యణఖేడ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడపిల్లల పెండ్లిళ్లకు త్వరలోనే కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ తనయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేశ్ చౌహన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు బూర్గుల పోచయ్య, నిజాంపేట మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ విజయ దుర్గారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సర్పంచ్ వీజీ లక్ష్మీనారాయణ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి మేడలమ్మ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మల్లికార్జున స్వామి మేడాలమ్మ తల్లి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ చైర్మెన్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేడాలమ్మ తల్లి, మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించి.. అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రతీయేటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న మేడలమ్మ తల్లి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను ఈయేటా కూడా అంగరంగ వైభవంగా బోనాలు, శివసత్తుల పూనకాలు, ఊరేగింపుతో నిర్వహించినట్టు తెలిపారు. అమ్మవారి కళ్యాణం తిలకి ంచడానికి భారీ సంఖ్యలో మహిళలు వివిధ గ్రామాల నుంచి హాజరయ్యారు. ఆలయం వద్ద ఏర్పాట ుచేసిన అన్నదాన సంతర్పణ తీర్థ ప్రసాదాలు తీసుకొని తల్లి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రజా ప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



పుట్టుపంచల కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్‌కి చెందిన శ్రీధర్‌రెడ్డి ప్రవీణా దంపతులు కుమారులు రితీష్‌రెడ్డి, బిట్టురెడ్డిల పుట్టుపంచల కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి ఆదివారం హాజరై చిన్నారులను దీవించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బీర ప్ప యాదవ్, మాజీ ఎంపీటీసీ యాదయ్యగౌడ్, ధన్‌రాజు,రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి కులస్తుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, సంక్షేమ పథకాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో నూతనంగా నిర్మించిన పద్మశాలి సంఘం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పద్మశాలీల అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నారన్నారు. చేనేత రంగానికి ఊపిరిలూదిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, కౌన్సిలర్లు కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, రమేష్ గౌడ్, మాకం మల్లేష్, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎస్వీకేలో ఆది వారం జరిగిన క్లస్టర్ కాంట్రాక్టు కార్మికుల సదస్సుకు అధ్యక్షత వహించి మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంతంలోని అనేక పరిశ్రమల్లో శాశ్వత పని స్వభావం కలిగిన ప్రాంతాల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తూ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నాయన్నారు. శాశ్వత స్వభావం కలిగిన స్థానాల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగించొద్దని.. అలా విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమా ండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని అనేక పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత స్వభావం గల పనుల్లో వినియోగించి ఉత్పత్తి చేస్తున్నారని, వారికి చట్ట ప్రకారం రావాల్సిన సమాన పనికి సమాన వేతనం కానీ, పర్మినెంట్ కానీ చేయకుండా శ్రమ దోపిడీ చేయడం సరైనది కాదన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రా ష్ట్ర ప్రభుత్వం ఇటీవల కనీస వేతనాల జీవోలను మారుస్తూ తెచ్చిన వాటిలో ఏ ఒక్క దాంట్లో కూడా కనీస వేతనాలు పెరిగే అవకాశం లేదని, తక్షణమే జీవోలను సవరించి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టాలను అమలు చేయని యాజ మాన్యాలపై కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిమ ాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సిఐటియు నాయకులు నరేష్, సందీప్‌రెడ్డి, విజయ కుమార్ మల్లేశం, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మార్చి 26,27 సంగారెడ్డి జిల్లాలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశు రాం పిలుపునిచ్చారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్య క్షులు మామిడికాల పరశురాం హాజరై మాట్లాడుతూ.. మార్చి 26, 27 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర నిర్మాణ జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతున్నామన్నారు. ఈ కౌన్సిల్లో మొదటి రోజు విద్యా గోష్టి, రెండోరోజు సంస్థాగత కార్యక్రమాలు ఉంటాయ న్నారు. అదే విధంగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాట రూపాన్ని ప్రకటించబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం బాగు, బకాయిల విడుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్ర్యమంలో రాష్ట ఉపాధ్యక్షులు ఎం.సురేష్, కోశాధికారి వెంకట్ రెడ్డి, నాయకులు రియాజ్, నాగరాజు, నర్సిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవమానాలు..నిరీక్షణ.. ఫలితం

-ఏఎంసీ చైర్మెన్‌గా నియమాకమైన పులి క్రిష్ణ



నవతెలంగాణ-బెజ్జంకి

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి.. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ న్యాయం చేస్తుందని మరోసారి నిరూపించింది. పులిక్రిష్ణ ఒకప్పుడు అతనోక సాధారణ కార్యకర్త.. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తనదైన శైలిలో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసాడు. కొంతమంది అయ నను సూటిపోటి మాటలతో ఇబ్బందులకు గురిచేసినా పట్టించుకోలేదు. ఏనాడూ అత్మస్థైర్యాన్ని కోల్పోలేదు. కాంగ్రెస్ పార్టీ కనీస మనుగడ లేని రోజుల్లో రెండు దశాబ్దాల కాలం పాటు మొక్కవొని దీక్షతో పనిచేసాడు. అలా అంచెలంచెలుగా ఎదిగి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేస్తున్న సమయంలోనే మరో కీలక పదవి వరించడం అతిశయోక్తి. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికకోసం పనిచేసి గుర్తింపు పొందాడు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా ధీటుగా ఎదుర్కొని నిరీక్షించాడు. తాను ఎదురుచూసిన నిరీక్షణకు దక్కిన ఫలితమే ఏఎంసీ చైర్మెన్. మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామానికి చెందిన పులి క్రిష్ణ బెజ్జంకి మండల ఏఎంసీ చైర్మన్‌గా నియమాకమైయ్యాడు. పదవులకు కోసం కాకుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తే పార్టీయే సముచిత స్థానం కల్పిస్తుందని నిరూపించాడు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు, పలువురు రైతులు అభినందనలు తెలిపారు.

యథేచ్ఛగా ఎర్రరాయి తవ్వకాలు

- జరిమానాలు విధించినా మారని తీరు
- పట్టించుకోని మైనింగ్ అధికారులు
- గుంతల మయంగా గనుల ప్రాంతం

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్కల్‌లో ఎర్రరాయి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాత్రివేళల్లో పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో ఎర్రరాయిని ఇష్టారాజ్యంగా సరఫరా చేస్తున్నారు. అధికా ంలు పలుమార్లు జరిమానాలు విధించినా.. గనుల తవ్వకాలు మాత్రం ఆగడం లేదు.

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండంలోని గణేష్‌పూర్, రేజింతల్, ములకల్‌పాడు, హద్నూర్ శివారులో ఎర్రరాయి గనుల తవ్వకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. ఈ ఎర్రరాయి అక్రమ రవాణా మూడు పూలు ఆరు కాయలుగా విలసిల్లుతున్నది. అక్రమ మైనింగ్‌పై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా.. ఎర్రరాయి తవ్వకాలు చేపడుతున్న నిర్వాహకులు మాత్రం తవ్వకాలు ఆపట్లేదు. రాత్రి వేళల్లో గనుల తవ్వకాలు చేసి కర్ణాటక సరిహద్దులు దాటుతూ వివిధ మండలాలకు ఎర్రరాయి తరలిస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరి రాజకీయ నాయకుల అండాదండతో ఈ దందా యథేచ్ఛగా జరుగుతున్నదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయ పొలాలను సైతం గనులుగా మార్చి పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతున్నారు. దాంతో ఆ ప్రాంతమంతా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఆ గుంతలు వర్షాకాలంలో నీటితో నిండితే పశువులు ప్రమా దాలకు గురయ్యే అవకాశమున్నదని రైతులు భయపడుతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పొలాలకు దగ్గరగా గనుల తవ్వకాలు చేయడంతో.. వాటికి దిగువన ఉన్న రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాంలో నీరు పొంగినప్పుడు పంట పొలాలు దెబ్బతింటాయోమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్ అధికారులు సరైన చర్యలు చేపట్టడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పైపెచ్చు భారీగా జరిమానాలు విధి ంచినప్పటకీ.. నిర్వాహకులు మాత్రం తవ్వకాలు ఆపట్లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠిన చర్యలు చేపట్టి.. తవ్వకాలు నిలుపుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.



యథేచ్ఛగా సాగుతున్న దందా..





ఉత్తమ విద్యకు చిరునామా ది మాస్టర్ మైండ్స్

- సృజనాత్మకతను వెలికి తీసేలా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- గ్రామీణ పేద విద్యార్థులకు చేయూత
- ఆ విద్యాసంస్థల చైర్మెన్ రాజు సంగాని
- ఘనంగా ప్రథమ వార్షికోత్సవం వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఇంటిగ్రేట్ సిస్టంతో రేపటి ఉత్తమ భావి భారత పౌరులుగా ది మాస్టర్ మైండ్స్ విద్య సంస్థలు తీర్చిదిద్దుతూ.. ఉత్తమ విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని ఆ విద్యాసంస్థల చైర్మెన్ రాజు సంగాని పేర్కొన్నారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో శనివారం రాత్రి ది మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ దీపా ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా చైర్మెన్ రాజు సంఘాని, రామేశ్వరం బండ మాజీ తాజా సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి, ఇంద్రేశం మాజీ తాజా సర్పంచ్ నర్సింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మెన్ రాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎప్పటికప్పుడు నాణ్యమైన విద్యను అందిస్తూ 75 బ్రాంచీలకు పైగా ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్ నడుపుతున్నట్లు పేర్కొన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్, ఇంటిగ్రేట్ సిస్టంతో సీబీఎస్ఈ , ఐసిఎస్సి, ఐజీసీఎస్సి కోర్సులను కొనసాగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు చదువులో మెలుకువలు నేర్పుతూ వారికి చేయూత నిస్తున్నట్లు, ఎలాంటి ఇబ్బం దులు కలుగ కుండ చక్కటి విద్యను అందిస్తున్నామన్నారు. రోజువారీగా విద్యార్థు లకు చదువుపై దృష్టి మళ్లించే విధంగా అవేర్నెస్ కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. చదువుతోపాటు లైఫ్ స్కిల్స్, గ్రామర్ తో పాటు ఇంగ్లీష్ లో సీఎల్టీపి ప్రోగ్రాం చేపడుతున్నామని తెలిపారు. 6 నుండి 10 వరకు విద్యార్థులకు ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పైన ఫోకస్ పెట్టడం జరుగుతు ందన్నారు. సెంట్రల్ కార్యాలయం నుంచి ఎప్పటకప్పుడు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరుగుతుందన్నారు. ఆ సంస్థ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. పటాన్‌చెరు పారిశ్రామికవాడ ప్రాంతంలో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన సామాన్య, మధ్యతరగతి వారే ఎక్కువగా ఉంటారని వారిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన విద్యను అందించటంతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు చెప్పారు. రామేశ్వరం బండ తాజా మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో చిన్నప్పటినుంచే పెట్టడంతోపాటు రంగాలపై ఆసక్తి చూపేలా నేర్పించాల్సిన అవసరం విద్య సంస్థలపై ఉందన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవ సందర్భంగా కలర్ ఫుల్ లైటింగ్ లో విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపిటిసి అంతిరెడ్డి గారి అంతిరెడ్డి, స్కూల్ డైరెక్టర్లు నాగరాజు, శివ నాయక్, రామకృష్ణ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







దేశంలో కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా కష్టమే

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దేశం మొత్తంలో 40 సీట్లు రావడం కూడా కష్టమేనని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిపోతారన్నారు. ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధికి కాంగ్రెస్ తట్టుకోవడం లేదన్నారు. దేశంలో ఇప్పుడు కాంగ్రెస్‌కు 60 స్థానాలు ఉండగా.. అందులో సగం కూడా వచ్చే అవకాశం లేదన్నారు. బీజేపీకి 400 పార్లమె ంటు స్థానాలు వస్తాయని జోష్యం చెప్పారు. కెసిఆర్ కుటుంబ అహంకారానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఓట్లు వేశారు తప్ప కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కాదన్నారు. మహారాష్ట్ర కర్ణాటక, ఇతర ప్రాంతాల్లో కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇటు తెలంగాణలో అటు కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే కనీసం హామీలను అమలు చేయ డం లేదన్నారు. ఉచిత బస్సు సౌకర్యం అయినప్పటికీ బస్సు లేకపోవడం వల్ల మహిళలు పురుషులు చాలామంది ఇబ్బందులు గురవుతున్నారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వం దేశానికి అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సంకల్ప యాత్ర సక్సెస్ అవుతుందని ఎక్కడికి వెళ్లినా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మోడీ ప్రవేశపెట్టిన పథకాల గుర్తు చేస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, దుబ్బాక మాజీ శాసనసభ్యులు రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నాయకులు రాని రుద్రమదేవి, స్థానిక బిజెపి నాయకులు రామ్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, ఉప్పల మధు, మనోహర్ యాదవ్, అశోక్, మహేష్, రాములు, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
సోమవారం | 26 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

చిత్తారమ్మ జాతరలో జెడ్పీ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని సోలక్పల్లిలో ఆదివారం జరిగిన చిత్తారమ్మ జాతర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, ఆదర్శ్ రెడ్డిల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలతో పాడి, పంటలు, అభివృద్ధితో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోలక్పల్లి ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శెట్టి శివరాజ్, ఆంజనేయులు, నాయకులు కృష్ణ గౌడ్, వర్మ రెడ్డి, పరమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి నరేష్ పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి అన్నారు. బొల్లారంలో ఆదివారం షటిల్ కోర్టును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాచుపల్లి బాల్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బాచుపల్లి జైపాల్ రెడ్డి, బీరప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేరలో సీసీరోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపీపీలు రాజేశ్వర్ రావు, రాంరెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. రూ.10లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పోలీస్ స్టేషన్ నుంచి ఆర్ అండ్ బీ అతిథి గృహం వరకు సీసీరోడ్డు వేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్, జిల్లా నాయకులు వెంకట లక్ష్మారెడ్డి, విఠల్ రెడ్డి, అంజిరెడ్డి, రహీమ్, సిద్ధప్ప, ప్రభు ఉన్నారు.



బెల్ట్ షాపులను నిషేధించాలంటూ వినతి

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తున్న బెల్ట్ షాపులను నిషేదించాలంటూ హద్నూర్ గ్రామస్తులు నారాయణఖేడ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. విచ్చలవిడిగా మద్యం లభిస్తుండడంతో గ్రామ యువత మద్యానికి బానిసలవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలే రోడ్డున పడే పరిస్థితి వస్తున్నదని వాపోయారు. ఇప్పటికైనా బెల్ట్ షాపుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

28న ఎంపీపీ అధ్యక్ష ఎన్నిక

నవతెలంగాణ-రాయికోడ్

ఈనెల 28న ఎంపీపీ అధ్యక్షుల ఎన్నిక నిర్వహించనున్నట్టు స్థానిక ఎంపీడీవో షరీఫ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్ల క్రితం మండలాధ్యక్షులుగా ఉన్నట వెంకట్రావు పాటిల్ కరోనాతో మరణించడంతో వైస్ ఎంపీపీ అయిన మమత అశోక్ ఇన్చార్జి ఎంపీపీగా కొనసాగుతున్నారన్నారు. దాంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఈనెల 28 నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జహీరాబాద్ ఆర్డీవో సమక్షంలో ఎన్నిక నిర్వహించనున్నట్టు చెప్పారు.



జోగిపేటలో బీజేపీ నియోజకవర్గస్థాయి సమావేశం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అందోల్ నియోజకవర్గంలో ఈనెల 27, 28న వికసిత భారత్ సంకల్పయాత్ర ఉంటుందన్నారు. 27వ తేదీన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి జోగిపేటలో నిర్వహించే బహిరంగ సభకు హాజరుకానున్నారన్నారు. అందోల్ నియోజకవర్గంలో రెండ్రోజులపాటు వికసిత సంకల్పయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఆర్.ప్రభాకర్ గౌడ్, అనంతరావు కులకర్ణి, జిల్లా నాయకులు మహేస్వర్ సుమన్, చంద్ర శేఖర్, శివచందర్, పావని, సుధీర్, శివ శంకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ జిన్నారం నూతన కార్యవర్గం ఎంపిక

నవతెలంగాణ-జిన్నారం

బీజేపీ జిన్నారం మండల కమిటీని ఏర్పాటు చేసి ఆదివారం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ మేరకు జిన్నారం మండలాధ్యక్షులు కొత్త కాపు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా కమ్మరి కృష్ణ, ఉపాధ్య క్షులు వీరగొని రాజు గౌడు, పూడూరు సుధాకర్, అరికెల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఎంకిరి గారి వెంకటేష్, మద్దూరి రాజు, కార్యదర్శులు తదితరులను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి జిల్లా నాయకులు కే నర్సింగరావు ఉపాధ్యక్షులు వి. ప్రతాపరెడ్డి, దోమడుగు రమేష్, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, కొండరాజు, భార్గవ్, ఆదిత్య, వినోద్ నాగరాజు, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశనుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

- **ఎస్వీకే చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం**
- **ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి వంశీకృష్ణ**

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని సృజనాత్మక వ్యక్తులుగా రూపొందాలని ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రామిక్ విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహించిన సైన్సు ప్రాజెక్టు పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిత్య జీవితంలో సైన్సును ఉపయోగించుకునే విధంగా అనేక చక్కటి సృజనాత్మక ప్రయోగాలను తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీసి ప్రోత్సహిం చేందుకు ఇటువంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రామిక్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులను అభినందించారు. నేటి పోటీ ప్రపంచంలో శాస్త్రీయ దృక్పథం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. నేడు అభివృద్ధి చెందిన దేశాలతో భారత దేశం కూడా పోటీ పడుతున్నదన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కొత్త రకమైనటువంటి వ్యాధులు వ్యాపించడంతో ప్రపంచ దేశాలన్నీ గడగలాడాయని.. ఆనాడు ప్రపంచ దేశాల శాస్త్రవేత్తలు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ, మనదేశ శాస్త్రవేత్తలో మొదటగా టీకా కనుగొన్నారన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న బెజుగం రాజగోపాల్ మాటాడుతూ.. స్కూల్ దశలోనే విద్యార్థులు ఇంతటి అద్భుతమైన ప్రాజెక్టులు రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మరింతగా సైన్సు పట్ల ఆసక్తితో విద్యాభ్యాసం చేయాలన్నారు. న్యాయ నిర్ణయితలుగా పాల్గొన్న ప్రొఫెసర్ డా.వి.రాధికాదేవి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్, హ్యుమానిటీస్, మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, హైదరాబాద్ వారు మాట్లాడుతూ.. ఇన్నోవేషన్ ఫర్ బెటర్ లివింగ్ అన్న అంశంపై పోటీలు నిర్వహించడం ఎంతో ముందు చూపుతో





ఉన్న నిర్ణయమన్నారు. ఎలాంటి లావాపేక్ష లేకుండా కేవలం శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థుల్లో అవలంభించాలన్న లక్ష్యంతో జహీరాబాద్ ఎస్వికే వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి తమకు ఆశ్చర్యం కలిగిందన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి తనకంటూ ఒక ప్రతిభను చూపించే విధంగా పోటీ పడ్డారని.. ఇది ఎంతో మంచి పరిణామం అని అభినందించారు. తాము పరిశీలించిన ప్రతీ ప్రయోగం వెనక కూడా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, వారి వెనుక ఉన్న తలిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు. ప్రొఫెసర్ డా.డి.కాశీనాథ్, కెమిస్ట్రి విభాగాధిపతి, యన్ఐటి, వరంగల్ మాట్లాడుతూ.. నేడు యూనివర్సిటీలలో వివిధ రంగాల్లో నిపుణులుగా ఉన్న దళాధిపతులందరూ కూడా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే అన్నారు. అలాంటి వారే కష్టపడి పైకి వస్తున్నారన్నారు. జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ అబ్బురపరిచిందన్నారు. ఈ సైన్సు ప్రాజెక్టు పోటీలలో 27 స్కూల్స్ నుండి జూనియర్(6,7 తరగతులు), సీనియర్(8,9,10 తరగతులు) కేటగిరిలలో మొత్తం 120 ప్రాజెక్టులు ప్రదర్శించబడాయి. పోటీలలో గెలుపొందిన విజేతల కు ముఖ్య అతిథులు సర్టిఫికెట్, మెమొంటో బహుకరించారు. ముఖ్య అతిథులను, న్యాయనిర్ణేతలను శ్రామిక్ విజ్ఞాన కేంద్రం నిర్వ హకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి శ్రామి క్ విజ్ఞానకేంద్రం ట్రస్టీ, మన లైబ్రరి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఎ.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డా.కె.శివబాబు, మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు అశోక్ సిరిసి, రామచంద్రయ్య టీచర్, వలి టీచర్, యూసుఫ్ టీచర్, కోస్గి లక్ష్మి టీచర్, సుమలత టీచర్, సువర్ణ టీచర్, పూలమ్మ, శ్వేత, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, పవన్, ప్రభాకర్, ఫయిం, రాజు, ఇస్మాయిల్, ముజాహిత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- **నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**
- **పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

నవతెలంగాణ-కల్హేర్

గ్రామాలభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కృష్ణాపూర్, సిర్గాపూర్ మండలంలోని బొక్కస్‌గావ్ గ్రామాల్లో పంచాయతీ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. గ్రామాల్లో అంత గ్గతంగా మెరుగైన రహదారులు నిర్మించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో పనులు ప్రారం భిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. ఎన్నికల మేనిఫె స్టోలో పెట్టిన ప్రతి వాగ్దానాన్ని తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. అందులో భాగంగానే త్వరలోనే గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌ను అందించనున్నట్టు చెప్పారు. గృహలక్ష్మి కింద ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి కింద రైతు రుణమాఫీ. మహిళలకు ఉచిత బస్సు ప్రయ ాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీలో పది లక్షల వరకు బీమా వర్తిస్తు న్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, వినోద్ పాటిల్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ వీర్ శెట్టి, మల్రెడ్డి తుకారం మండల కాంగ్రెస్ నాయకులు గోపాల్ సంగారెడ్డి బాలరాజు సాయిలు రామ్ రెడ్డి జయరాజ్ రామ్ రెడ్డి సంగారెడ్డి సిద్దారెడ్డి వీరయ్య మాధవరావు మాజీ సర్పంచ్, వీ రెడ్డి మోహన్ రెడ్డి ప్రకాష్ కృష్ణ ఏసయ్య ఎస్సీ సెల్ నాయకులు .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సొంత ఖర్చులతో క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-పుల్కల్

చౌటాకుర్ మండల పరిధిలోని శివంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ్, పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ తమ సొంత నిధులతో క్రీడా దుస్తులు, ఆయా రకాల క్రీడా సామగ్రిని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. ప్రతీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలోనే కాకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పాఠశాల పేరును తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రీడాకారులు నిరుత్సాహపడకుండా తమకు ఏమీ కావాలన్నా.. అది ఎంత ఖర్చైనా తామే భరిస్తామని భరోసా నిచ్చారు. అనంతరం శివంపేట క్రికెట్ టీం కెప్టెన్ అమీర్ ప్రశాంత్‌లు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ప్రోత్సహిస్తుండడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో శివంపేటకు మంచి పేరు తీసుకొస్తామన్నారు.

జాతీయ రహదారి బ్రిడ్జ్ పూర్తయ్యేవరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి

నవతెలంగాణ-కంది

జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జీ పూర్తయ్యేవరకు సర్వీస్ రోడ్డు నిర్మించి ప్రమాదాలను అరికట్టాలను సీపీఐ(ఎం) మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు చేర్యాల చౌరస్తా నుంచి మామిడిపల్లి బ్రిడ్జి వరకు గల జాతీయ రహదారిని సీపీఐ(ఎం) ఆదివారం పరిశీలించింది. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నర్సిములు మాట్లాడుతూ.. హైదరాబాదు నుంచి ముంబై రహదారిలో కంది మండలంలోని మామిడిపల్లి చౌరస్తాలో అకోలా, నాందేడ్ వెళ్ళే బ్రిడ్జీ పనులు జరుగుతున్నాయన్నారు. దాంతో కంది మండల పరిధిలోని చేర్యాల, ఇంద్రకరణ్ తదితర గ్రామా ప్రజలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు తరుచూ ఈ రోడ్డుగుండా వెళ్తుంటారని.. అయితే బ్రిడ్జీ నిర్మాణ పనుల వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాంన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా పనులు పూర్తయ్యేవరకు చేర్యాల చౌరస్తా నుంచి బ్రిడ్జ్ దాటేంత వరకు సర్వీసు రోడ్డు నిర్మించాలన్నారు. లేని యెడల చేర్యాల, ఇంద్రకరణ్ గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అశోక్, మండల కార్యదర్శి శ్రీనివాస్, మండల నాయకులు ప్రభు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జంగమయ్య గుట్ట 28వ వార్షికోత్సవం

నవతెలంగాణ- సదాశివపేట

శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట తంగడపల్లి 28వ వార్షికోత్సవ పురస్కరించుకుని 2వ అయ్యా చార దీక్ష కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆశ్రమ పీఠాధిపతి ఫటస్థల బ్రహ్మ శివయోగి శివాచార్య మహాస్వామి తెలిపారు. ఒక మట్టికి సంస్కారమిస్తే ఒక వస్తువుగా రూపాంతరం చెంది అది ఉపయోగంలోనికి వస్తుందని.. అదే విధంగా ఆగమం ప్రకారం 8 నెలల గర్భస్థ శిశువుకే లింగ ధారణ చేసే గొప్ప సాంప్రదాయం అని అందులో భాగంగా అయ్యాచార దీక్షలు వటువులకు ఇవ్వడం జరిగిందన్నారు. వటువులు అయిన వారు దీక్ష తదనంతరము సాంప్రదాయ పద్ధతిలో భిక్షాటన చేసి.. వచ్చిన ద్రవ్యాన్ని గురువుగారికి సమర్పించి ఆశీర్వాదాలు పొంది కోటి బిల్వ లింగేశ్వర స్వామి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, పాల్గొన్నారు.



ఎన్‌హెచ్‌ఆర్‌సి కుకునూర్ పల్లి మండలాధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-కొండపాక: జాతీయ మానవ హక్కుల కమిటీ ఆదేశాల మేరకు కుకునూర్ పల్లి మండల అధ్యక్షునిగా వై. శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బద్దిపడిగ నర్సింహా రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్‌హెచ్ఆర్ సి సంస్థ అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం, లీగల్ ప్రొసీజర్‌తో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడానికి నిస్వార్థంగా పని చేస్తుందన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన వై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన నేషనల్ చైర్మన్ యాసీన్, రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు బోడుగం కృష్ణా రెడ్డి, కొండపాక మండల అధ్యక్షులు పి బాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి సంస్థలో సభ్యునిగా పేద ప్రజల పక్షాన ముందుండి, జిల్లా అధ్యక్షునికి ఎల్లవేళలా సహకరిస్తూ సంస్థ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు.

పోలీస్ స్టేషన్‌కు ఇచ్చిన ప్రొసీడింగ్‌ను రద్దు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

రంగాదంపల్లి ఎస్సీ మాదిగ కులానికి సంబంధించిన స్థలాన్ని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌కి ఇచ్చిన ప్రొసీడింగ్‌ను రద్దు చేసి, నిర్మాణ పనులను వెంటనే ఆపాలని మాదిగ కులస్థులు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఐరేణి పర్శరాములు, జనరల్ సెక్రెటరీ గాజుల అంకుశంలు ప్రభుత్వాన్ని కోరారు. సంఘం ఆధ్వర్యంలో స్థలం వద్ద ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఐరేణి కనకయ్య, ఐరేణి బాలయ్య, బాకీ నర్సింహులు, ఐరేణి బాలు, పోసానుపల్లి నర్సయ్య, ఐరేణి చంద్రం, దబ్బేట తిరుపతి, మద్దూరి శ్రీకాంత్, ఐరేణి రాజ్ కుమార్, పుల్లూరి హరీష్, దబ్బుట శ్రీకాంత్, ఐరేణి మధుసూదన్ పాల్గొన్నారు

బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఖండిస్తున్నాం

- యుబిఏఈయుటి ఎస్ చైర్మన్ రవీంద్రనాథ్



నవతెలంగాణ-సిద్దిపేట

బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తెలంగాణ యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ చైర్మన్ రవీంద్రనాథ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక టిటిసి భవన్‌లో యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మొదటి సిద్దిపేట రీజియన్ రీజనల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులలో పనిచేస్తున్న సిబ్బందిపై పని భారం పెరిగిందని, వెంటనే సిబ్బందిని నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్ మాట్లాడుతూ తమ యూనియన్ ఎప్పుడూ సభ్యుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . ఉద్యోగులకు బ్యాంక్ కల్పిస్తున్న ఆరోగ్య బీమా పథకాన్ని ఆపద సమయంలో ఎలా వాడుకోవాలో అందరికీ అర్థమయ్యేలా వివరించారు. రీజనల్ మేనేజర్ వికాస్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ సిద్దిపేట రీజియన్ గత ఏడాదే ఏర్పాటు జరిగిందని, అప్పటి నుండి 63 బ్రాంచ్ లతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు బ్యాంక్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. అనంతరం రాబోయే 3 సంవత్సరాల కాలానికి సిద్దిపేట రీజియన్‌కి నాయకులను ఎన్నుకోన్నారు. బోండ్ల శ్రీనివాస్ రీజినల్ సెక్రటరీగా, మిగితా సభ్యులు ఇతర పోస్ట్‌లకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఎన్నిక జరిగిన కొత్త టీమ్ పక్షాన రీజనల్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఎప్పుడూ పేద, మధ్యతరగతి వర్గాల ఆర్థిక అవసరాలను తీర్చడానికి ముందు ఉంటుందన్నారు. తనను రీజనల్ సెక్రెటరీగా ఎన్నుకోవడం ఎంతో సంతోషమని, తప్పక సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ నేను, నా టీమ్ ముందు ఉంటుందని సభ్యులందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదర్శి రాజగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్, వసంత్, సిద్దిపేట రీజినల్ సెక్రెటరీ శ్రీనివాస్, నాయకులు సిద్ధులు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సాహితి అవార్డు పొందిన బాలకృష్ణ చారికి సన్మానం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ చారికి తెలుగు సాహిత్య అకాడమీ వారు ఇటీవల సాహితి వేదిక జాతీయ పురస్కారానికి ఎంపిక చేసి నంది అవార్డు అందజేశారు. దాంతో ఆదివారం గ్రామంలో మాజీ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్, రాములు, రాజయ్య నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న అలయన్స్ క్లబ్ వనమాలి విజయోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్ ద్వారా సమాజంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, తన పరిధిలోని 16 క్లబ్బులు చేస్తున్న సేవలను అభినందిస్తూ ఈ నెల 27న వనమాలి విజయోత్సవ కార్యక్రమంలో అవార్డులు అందించనున్నట్లు అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అలయన్స్ క్లబ్బు స్వదేశీ క్లబ్ అని, పేద ఆడపిల్లల వివాహాలు జరిపించామని, ఈ మధ్యనే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ క్విజ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పుస్తె మట్టలు పంపిణీ, పాఠశాలలో విద్యార్థులకు వస్తువుల పంపిణీ, సామూహిక శ్రీమంతాలు కార్యక్రమం చేశామని తెలిపారు. తన పరిధిలోని 16 క్లబ్బులు చేసిన సేవలను అభినందిస్తూ ఈ నెల 27న పట్టణంలోని దేవి గార్డెన్‌లో ఉద యం 9 గంటలకు నిర్వహించు వనమాలి విజయోత్సవంలో అవార్డులు అందిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయి అలయన్స్ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ ప్రతినిధులు ఆత్మ రాములు, వైకుంఠం, అంతయ్య, అంజనేయులు, శివకుమార్, పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించండి మహా ప్రభో



నవతెలంగాణ-నార్సింగి

మా గోడు వినే వారు కరువైనారని రైతులు విలేకరులతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. రైతులు మాట్లాడుతూ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న, అత్యవసరం అయిన నార్సింగి పట్టణ కేంద్రంలోని తోళ్ళ కార్కాన నుంచి కటికే ఇండ్ల గుండా శాలీపెట్ మీదుగా మెదక్ వెళ్ళే రోడ్డును పట్టించుకునే నాథుడే లేరని వాపోతున్నారు. తమ వ్యవసాయ పొలాలకు వెళ్ళడానికి ఉన్న ఏకైక మార్గం ఇదేనని, గతంలో ఈ రోడ్డు నిర్మాణం కొరకు ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు విన్నవించామన్నారు. ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే కూడా పట్టించు కాలేదని, తూతూ మంత్రంగా మోరం, మట్టి వేసి చేతులు దులిపేసుకున్నారని వాపోయారు. వానా కాలం వస్తే ఈ దారిలో గంతలు పడి, నీళ్ళు నిండి, కనీసం కాలు పెట్టడానికి కూడా వీలు కానంతగా అధ్వాన్నంగా తయారవుతుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలైనా తమ గోడును పట్టించుకోవాలని, తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సామి రెడ్డి, కందరి బాలరాజు, బొమ్మల సిద్ధి రాములు, దొంతి రామచంద్రం పాల్గొన్నారు.

జీడిపల్లిలో మూడోవారం స్వచ్ఛభారత్

నవతెలంగాణ-మనోహరాబాద్



గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా యువత స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామమైన మల్కాపూర్‌లో 402 వారాలపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ స్వచ్ఛతలో మల్కాపూర్‌ను ఆదర్శంగా నిలుపుతున్నారు. దానిని ఆదర్శంగా తీసుకున్న మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలోని నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు గత మూడువందల వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహిస్తూ మండలంలోనే ఆదర్శంగా నిలిచింది. కాగా మండలంలోని జీడిపల్లి గ్రామ యువత కూచారం గ్రామ యువతను ఆదర్శంగా తీసుకొని గత మూడు వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మూడో వారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని స్కూల్ వద్ద రోడ్లను శుభ్రం చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించారు. యువత చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు స్పందించి యువతకు ప్రోత్సాహంగా స్వచ్ఛభారత్‌లో పాల్గొని వీధులను ఊడుస్తూ శుభ్రం చేశారు. యువతకు గ్రామ కార్యదర్శి లవంగ్ సత్యనారాయణ ఇస్తున్న ప్రోత్సాహంతో యువత స్వచ్ఛభారత్‌లో పాల్గొని గ్రామంలో శుభ్రత పరిశుభ్రతను పాటిస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా యువత ముందుకు వెళ్తున్నారు.





సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలు మంజూరు చేయాలి
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట కోశాధికారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ఉపాధ్యాయులకు ఉద్యోగులకు నష్టదాయకంగా ఉన్న సిపీఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఉన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు. ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలు డిఏలను వెంటనే మంజూరు చేయాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం మెగా డీఎస్సీ నిర్వహణ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని, పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణకు సిబ్బందిని నియమించాలన్నారు. మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగియబోతున్నందున ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో కేర్ టేకర్‌లను నియమించాలని కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, ఉపాధ్యక్షులు అజయ్, కవిత, కోశాధికారి రవీందర్ రెడ్డి కమిటీ కన్వీనర్ నాగుల్ మీరా, జిల్లా కార్యదర్శి భీమ్లా, ఉపాధ్యాయులు సుధాకర్, రవి, శేఖర్, శ్రీ జ్యోతి, శేఖర్, యేసయ్య షకీర్ అలీ, రమేష్ రాజు, గంగాధర్, కనకరాజు భూషణం, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మరణంతోఆడ కూతురు అగ్గి పట్టిన వేళ

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన దళిత కౌలు రైతు బండారి దుబ్బరాజు (48) ఆదివారం మృతి చెందారు. అతనికి భార్య జయమ్మ, ముగ్గురు ఆడకూతుర్లు ఉన్నారు. మగసంతానం లేదు. భూమిని అమ్మి ఇద్దరు కూతుర్ల పెళ్లిళ్లు చేశారు. దాదాపు 6 నెలల క్రితం దుబ్బరాజుకు పక్షవాతం రావడంతో రామాయంపేట ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నారు. కాస్త తగ్గినట్లే తగ్గి శుక్రవారం రాత్రి మరల ఇంటిలో స్పృహ తప్పిపోవడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం ఉదయం దుబ్బరాజు మృతి చెందారు. చిన్న కూతురు అతని తలకొరివి పెట్టడంతో బంధువులు కుల బాంధవులు ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగారు. ఎవరైనా దాతలు మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.



చౌటకూరి గోవర్ధన్ రెడ్డిని సన్మానించిన నేషనల్ ఛాంపియన్షిప్ ఆర్గనైజేషన్

- మరింత సేవకు ముందడుగు వేస్తా చౌటకూరి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

చౌటకూరి గోవర్ధన్ రెడ్డిని నేషనల్ ఛాంపియన్షిప్ ఆర్గనైజేషన్ వారు ఆదివారం సన్మానించారు. ఎస్బిఆర్ కప్ నేషనల్ ఓపెన్ కుంగ్‌ఫ్యూ కరాటే ఛాంపియన్షిప్ 2024కు సంబంధించిన నేషనల్ ఛాంపియన్షిప్ నర్సాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిలిపిచేడు మండలం చండూరు గ్రామానికి చెందిన చౌటకూరి గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజేషన్ పోచయ్య గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు . అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని క్రీడలతో పాటు కుంగ్‌ఫ్యూ కరాటే ఎల్లప్పుడూ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మాస్టర్లు, గ్రాండ్ మాస్టర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

బాల సాహిత్యంలో ప్రతిభ కనబర్చిన గీతా స్కూల్ విద్యార్థి

- రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి



నవతెలంగాణ-మనోహరాబాద్

అక్షర కౌముది సాహిత్య సాంస్కృతిక సంస్థ 4వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో " బాలసాహిత్యం" అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని సి. హెచ్.కారుణ్య ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఆదివారం మల్కాజిగిరిలోని సమతా గోపాల్ కళానిలయంలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి పురిమళ్ళ సునంద కారుణ్యకు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త ప్రిన్సిపాల్ సి. హెచ్.వెంకటకృష్ణారావు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ విద్యార్థిని కారుణ్యను అభినందించారు.

గుండె పోటుతో కన్ను మూసిన ఆలయ పూజారి

- తల కొరివి పెట్టిన కూతురు



నవతెలంగాణ-నార్సింగి : పట్టణ కేంద్రంలోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ అర్చకులు శ్రీ కొక్కరకుంట లక్ష్మణా చారి ఆదివారం ఉదయం గుండె పోటుతో తన స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు భార్య సరస్వతి, శార్వాణి, శరణ్య శ్వేత ముగ్గురు కూతుర్లు ఉన్నారు. శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయంలో పూజా రిగా చేస్తూనే లక్ష్మణాచారి టివి మెకానిక్ పనులు చేస్తూ జీవితాన్ని కొనసాగి స్తున్నారు. ప్రమాదంలో ఒక కాలు విరిగి మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా మారి సతమతమవుతూనే ఆడ పిల్లలు సమాజంలో రాణించాలన్న సంకల్పంతో పెద్ద కూతురు శార్వాణికి చిన్నప్పటి నుంచే హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సంగీత అకాడమీలో చేర్పించి గాత్రం నేర్పి గాయనిని చేశారు. శార్వాణి తండ్రి పడ్డ కష్టాలకు ప్రతిఫలంగా మంచి గాయనిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి, ఆర్థికంగా తండ్రికి తోడు అయ్యింది. ఇప్పుడిప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కు కుంటున్న వేల, ఇటీవలే లక్ష్మణా చారికి ఆరోగ్య సమస్యలు తలెత్తి వైద్యులను సంప్రదించగా వైద్యులు ఆయనకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని సూచించారు. సోమవారం 26న వైద్యం కోసం ఆసుపత్రిలో చేరాల్సి ఉండగా ఆదివారం ఉదయం ఆయన గుండె పోటుతో మృతి చెందడం అందరినీ కలిచి వేసింది. లక్ష్మణాచారికి ముగ్గురు ఆడపిల్లలే ఉండడంతో పెద్ద కూతురు శార్వాణి లక్ష్మణాచారికి తల కొరివి పెట్టడం చూపరులను కంట తడి పెట్టించింది. ఆచారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉండడంతో వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. పూజారి లక్ష్మణా చారి కుటుంబాన్ని పెద్ద మనస్సుతో దాతలు, నాయకులు, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తొగుట కు విజయ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-తొగుట : బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయ వంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చిక్కుడు చంద్రం ముదిరాజ్ కోరారు. ఆదివారం గజ్వేల్ నుంచి తొగుటకు విజయ సంకల్ప యాత్ర సోమవారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి, దుబ్బాక మాజీ ఎమ్మె ల్యే మాధవ నేని రఘునం దన్ రావు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని బీజేపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, మండల్ కమిటీ నాయకు లు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, మాజీ.తాజా, ప్రజా ప్రతి నిధులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. అదేవిధంగా చందాపూర్ గ్రామం నుంచి తొగుట వరకు 250 బైకులతో ర్యాలీ నిర్వ హించాలని కోరారు.

మహంకాళి వార్షికోత్సవంలో పాల్గొన్న సల్కం మల్లేష్ యాదవ్



నవతెలంగాణ-దుబ్బాక

మండల పరిధిలోని రగోత్తంపల్లిలో జరుగుతున్న మహంకాళి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం పోతారంకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సల్కం మల్లేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి ఆలయానికి అమ్మవారి విగ్రహాలను, పుస్తే మట్టెలను తన సొంత ఖర్చులతో సమకూర్చిన సందర్భంగా సల్కం మల్లేష్ యాదవ్‌కు ఆలయ కమిటీ చైర్మన్ భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ రెడ్డి దేవీరెడ్డి, మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎల్లారెడ్డి, రవీందర్ రెడ్డి పలువురున్నారు.

ఏసీపీ బాలాజీకి రామకోటి పుస్తకం



నవతెలంగాణ-గజ్వేల్

రామ నామమే శాశ్వతమని, ప్రతి ఒక్కరిచే రామ నామాన్ని లిఖింపజేస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు ఆదివారం గజ్వేల్ ఏసీపీ బాలాజీని కలిసి రామకోటి పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ లోక కల్యాణార్థం తల పెట్టిన 1000 కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో అందరిని భాగస్వాములను చేయడమే తన లక్ష్యమన్నారు. 8 పీఠాధిపతులు, రాజకీయ నాయకులతో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులకు కూడా రామకోటి పుస్తకాన్ని అందించానని అందరూ కూడా రామకోటి లిఖిస్తున్నారని తెలిపారు.

శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో భవనంలో ఆదివారం అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆధ్వర్యంలో శిశు మరణాల నియంత్రణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని గర్భిణీ సమయంలోనే పోషకాహారంపైన అవగాహన కలిగించాలన్నారు. తల్లిపాల ఆవశ్యకతపైన గర్భిణీలకు ముందే అవగాహన కలిగించాలని ఏమైనా సమస్యలు కనబడిన వెంటనే అశ్రద్ధ చేయకుండా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆస్పత్రిలో కూడా సరైన సమయంలో సరియైన చికిత్స అందించడం ద్వారా శిశు మరణాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి పిహెచ్సి పరిధిలో ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ కన్వర్జేన్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని, చర్చించి శిశు మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, డిఐఓ డాక్టర్ విజయ రాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వోలు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ ప్రభాకర్, డిడబ్ల్యుఓ శ్రీమతి సావిత్రి , సిద్దిపేట హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వేణు, దుబ్బాక పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం, గజ్వేల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ సాయి కిరణ్, అంగన్వాడి సిడిపివోలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

విద్యుదాఘాతానికి కల్లుగీత కార్మికుడు మృతి





నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు వడ్లకొండ పరశురాములు గౌడ్ (46) శనివారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పరశురాములు గౌడ్ శనివారం తన వృత్తి పనులు ముగించుకొని ఇంటికి వచ్చి రాత్రి స్నానం చేసిన అనంతరం బట్టలను మెట్ల వద్ద ఉన్న ఇనప సలాకపై వేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయాడు. వెంటనే ఆయనను 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు హర్షణీయం



నవతెలంగాణ-సిద్దిపేట

జిఓ 317 ద్వారా అమలు జరిపిన ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడం పట్ల టీఎన్‌జీఓ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రమ్ రెడ్డిలు హర్షం ప్రకటించారు. జిల్లా స్థాయి పోస్టులు ఖాళీగా ఉన్నా కూడా ఉద్యోగులను బదిలీ చేశారని, 317 జీవో ద్వారా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారందరికీ న్యాయం చేయాలని కోరారు. స్థానికత కోల్పోయిన , విడిపోయిన భార్యాభర్తలకు ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం జిఓ 292 ద్వారా వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన, శ్రీధరబాబు, పొన్నం ప్రభాకర్‌లు సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటాన్ని వారు స్వాగతించారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి





నవతెలంగాణ-మర్కుక్

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ సి.హెచ్.మధుకర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన నీరుడి రాజు (27) ఆదివారం మధ్యాహ్నం సమయంలో తమ సొంత పొలానికి నీళ్ళు పెడదామని వెళ్ళాడు. కొండ పోశమ్మ కాలువలో వేసిన మోటార్ నడవక పోవడంతో దిగి మరమత్తులు చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. ఇది గమనించిన చుట్టూ ప్రక్కల ఉన్న రైతులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందరితో కలసి మెలసి ఉండే రాజు మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ మేరకు మర్కుక్ ఎస్ఐ సి.హెచ్ మధుకర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరామర్శించిన తాజా మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్

గంగాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నీరుడి రాజు కుటుంబ సభ్యులను తాజా మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని ఎంపీటీసీ వేల్పుల స్వామి పరామర్శించారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎండీ. చాన్ భార్య శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ వేల్పుల స్వామి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు నందరం వెంకటేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు భాస్కర్, కనకరాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు బుర్ర ఎల్లా గౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు జంగిటి నర్సింహులు తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం పరామర్శించారు. పట్టణానికి చెందిన యువజన విభాగం నాయకులు చేపూరి శేఖర్ గౌడ్ తండ్రికి ఇటీవల గుండె ఆపరేషన్ కాగా శంకర్ నగర్ లోని వారి నివాసంకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, సురేష్, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులపై నేతల దృష్టి

- గజ్వేల్ స్థానంపై నేతల ఆసక్తి





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ స్థానానికి కేటాయించారు. గజ్వేల్ నియోజకవర్గంలో పెద్ద నామినేట్ పదవి ఇదే కావడంతో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఈ పదవి భర్తీ కోసం ప్రత్యేక దృష్టి సాధించినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పార్టీ కష్ట కాలంలో నర్సారెడ్డి వెంబడి ఉన్న నాయకులకు గుర్తించి ఈ పదవిని కట్టబెట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. గజ్వేల్ నియోజకవర్గం లో ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ ఎస్సీలకు కేటాయించారు. మిగతా మార్కెట్లు మహిళలకు, జనరల్ స్థానాలకు రావడంతో పలువురు కాంగ్రెస్ నాయకులు నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి నర్సారెడ్డిపై రోజురోజుకు ఒత్తిడి పెరుగుతుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకమండళ్లను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న సందర్భంలో మార్కెటింగ్ శాఖ చైర్మన్ స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వానికి పంపించింది. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, చిన్నకోదూర్, నంగునూర్, తొగుట, కొండపాక, బెజ్జంకి, హుస్నాబాద్, చేర్యాల తదితర వ్యవసాయ మార్కెట్ల కమిటీ చైర్మన్‌ను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. జిల్లాలో 14 మార్కెట్ కమిటీలున్నాయి. ఇందులో జనరల్ మహిళ 2, ఎస్సీ మహిళ 2, బీసీ మహిళకు 1 మార్కెట్ కమిటీని రిజర్వు చేశారు. మిగతా 9 మార్కెట్ కమిటీలను జనరల్ కు కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన నేపథ్యంలో ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ కమిటీలను రద్దు చేశారు. కొత్తగా నియామకాలు చేపట్టనుండటంతో ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సిద్దిపేట, మిరు దొడ్డి(జనరల్ మహిళ), చిన్నకో దూరు, నంగునూరు, తొగుట, గజ్వేల్, దౌల్తాబాద్, కొండపాక, దుబ్బాక, బెజ్జంకి, హుస్నాబాద్ (జన రల్), కోహెడ, వంటిమామిడి (ఎస్సీ మహిళ), చేర్యాల (బీసీ మహిళ)కు రిజర్వు చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ కమిటీలను భర్తీ చేసేందుకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కసరత్తులో నిమగ్నమయ్యారు.

జిల్లాలో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మార్చి 3 తేదీన బూత్ యాక్టివిటీ, 4, 5 తేదీన హౌస్ టు హౌస్ యాక్టివిటీ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలోని 2,96,352 గృహాలను సందర్శించి, 82,075 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని ఆదేశించారు. 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, 194 ఉప కేంద్రాల పరిధిలో 717 బూతులను ఏర్పాటు చేయడమైందని తెలిపారు. అదేవిధంగా 306 . ఐ .రిస్క్ ప్రాంతాలుగా గుర్తించిన వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి 100% పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఐ.రిస్క్ .ప్రాంతాలను కవర్ చేయడానికి 37 మొబైల్ టీములను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా బస్టాండ్లు, మార్కెట్లలో 20 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలను ఇమ్యూనైజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ కొరకు 122 సూపర్వైజర్లను 2977 వాక్సినేటర్లను నియమించడమైనదని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ శాఖ వారు ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చేనెల 5వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పవర్ కటింగ్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ వారు బస్టాండ్‌లో పల్స్ పోలియో కార్యక్రమంపైన అనౌన్స్‌మెంట్ ప్రతి పది నిమిషాలకు ఒకసారి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడైతే పోలియో బూతులు ఉంటాయో ఆదివారం తెరిచే ఉంచి వైద్య ఆరోగ్యశాఖ వారికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ మూడో తేదీ ఆదివారం అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు తెరిచే ఉంటాయని ప్రజలందరూ ఆదివారం రోజు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి పోలియో చుక్కలు వేయించి పోలియో నివారణలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ రాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ ప్రభాకర్ ,డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , డిడబ్ల్యుఓ సవిత్రి, మున్సిపాలిటీల కమిషనర్లు , విద్యుత్ శాఖ, రవాణా శాఖ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దామరకుంటలో కనువిప్పు కళాజాత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాలలో గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాలకు అమ్మతే చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ చల్లా మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయన్నారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు., ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్సప్‌లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్‌లను క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే సంబంధిత పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధమన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100 కాల్ చేయడం, తదితర అంశాలపై ఎల్ఈడి స్క్రీన్ వీడియో , ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో చిన్న పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గ్యాంగులు వచ్చాయని సోషల్ మీడియాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయని, అలాంటి వ్యక్తులు ఎవరు జిల్లాలో ప్రవేశించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి రాజబోయిన కృష్ణ యాదవ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, ఉపసర్పంచ్ అంజనేయులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, నాయకులు సంతోష్ యాదవ్, పోలీసు కళాబృందం సభ్యులు బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు యాదగిరి, గ్రామస్థులు, తదితరులున్నారు.

బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు అభినందన సభ





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శనివారం అర్ధరాత్రి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నీటిపారుదల అండ్ కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖకి బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్‌కు అభినందన సభ, నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరికి స్వాగత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో జిల్లా కలెక్టర్ పనిచేయడం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. అనుభవం గల అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో విధులను సక్రమంగా నిర్వహించానని తెలిపారు. ఇప్పటివరకు తాను ఐదు జిల్లాల్లో పని చేశానని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో పని చాలా వేగంగా జరుగుతుందన్నారు. మల్లన్న సాగర్, గౌరవెల్లి కొండపోచమ్మ సంబంధిత పనులు చాలా సున్నితమైనవన్నారు. పరిపాలల్లో అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేతాలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ ప్రశాంతమైన పరిపాలనకు మారుపేరు ప్రశాంత్ పాటిల్ అని అన్నారు. స్థాయితో సంబంధం లేకుండా అన్ని స్థాయిల అధికారులు ప్రజలతో కూడా ఒకే విధంగా గౌరవిస్తూ మాట్లాడేవారన్నారు. జిల్లా అధికారుల సమన్వయంతో సిద్దిపేట జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్దామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ , జిల్లా అధికారులు మాట్లాడుతూ ప్రశాంత్ జె పాటిల్ ముందస్తు ప్రణాళికతో ఎంతటి సమస్యనైనా సరి చేశారని, శాసనసభ ఎన్నికల సమయంలో కూడా అధికారులపై ఎలాంటి భారం పడకుండా అన్ని ముందస్తు ప్రణాళికతో అప్రమత్తత చేస్తూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా అధికారులు బదిలీపై వెళ్తున్న ప్రశాంత్ జే పాటిల్‌ను, నూతన కలెక్టర్ మను చౌదరి దంపతులను సన్మానించారు. ప్రశాంత్ జె పాటిల్‌ను అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు.

పది వార్షిక పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. మార్చి 18వ తేదీ నుంచి ఎప్రిల్ 02 వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ 13897, ప్రైవేట్ 6, వొకేషనల్ చెందిన 1661 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. పరీక్షలకు సంబంధించి జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పరిధిలోని 80 పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామన్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేర్చే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం, జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాల తరలించే విషయంలో పోస్టల్ శాఖ, పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసే విషయంలో పోలీస్ శాఖ సహకరించాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు చూసుకోవాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పరీక్షల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు తగిన సూచనలు సలహాల కోసం సమన్వయ కమిటీ సంప్రదింపులు కొనసాగాలన్నారు. సమస్య తీవ్రత విషయంలో ప్రతి సందర్భాన్ని జిల్లా కలెక్టర్ కు నివేదించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆప్టిట్యూడ్ టెస్ట్‌కి విశేష స్పందన



నవతెలంగాణ-గజ్వేల్

హైదరాబాద్‌లోని ఈ.అభ్యాస్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం సాయి జీడిఆర్ హైస్కూల్‌లో అంతర్ రాష్ట్ర స్థాయి కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్ష మొదటి లెవెల్ రాష్ట్ర వ్యాప్తంగా 225 స్కూల్స్‌లోని 45,000 మంది విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించి, అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన 16,000 మంది విద్యార్థులకు 2వ లెవెల్ పరీక్ష ఏక కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో అత్యంత ప్రతిభ కనపరిచి 1, 2, 3 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఏప్రిల్ 13 న భాగ్యనగరంలోని భారతీయ విద్యాభవన్ లో జరిగే అవార్డ్ ఫంక్షన్ 10 వ అభ్యాసోత్సవ్‌లో బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. సాయి జీడిఆర్ హైస్కూల్‌లో 1200 మంది విద్యార్థులు 25 స్కూల్స్ నుంచి పాల్గొంటున్నారని పాఠశాల డైరెక్టర్ టి సోమేశ్వర్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి , సుధాప్సు రెడ్డి తెలిపారు. ప్రతిభా పరీక్షలు విద్యారులలో పోటీ తత్వాన్ని పెంచి, ధైర్యాన్నిచ్చి రానున్న కాలంకు సిద్ధం చేస్తాయన్నారు. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి హాజరు కాగా, సంస్థ సీఈవో డాక్టర్ ఫణి పవన్, ఈ.అభ్యాస్ అకాడమీ మేనేజర్ మన్మధరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, అంబదాసు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.